www.siridaily.com
RNI TG TEL/ 26/A0381

# సిరి
People's Voice వార్తపత్రిక

గురువారం
12-03-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 82

MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 10


## అవినీతికి తావు లేకుండా సుపరిపాలన అందించాలి



- తెలంగాణలో పదేళ్లు ఎలాంటి అభివృద్ధి జరగలేదు
- దోచుకోవడం.. దాచుకోవడమే టిఆర్ఎస్ పనిగా పెట్టుకుంది
- రామాయంపేట మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు ఇస్తా
- ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు వెల్లడి

6

# నోటిఫికేషన్ ఇచ్చారు.. భర్తీ మరిచారు!






### వైద్య, ఆరోగ్య శాఖలో నిర్లక్ష్యానికి పరాకాష్ట

- రెండు పర్యాయాలు నోటిఫికేషన్ జారీ
- ప్రస్తుత నోటిఫికేషన్ రద్దయ్యే ప్రమాదం
- ఈనెలలో భర్తీ చేయకుంటే అంతే సంగతి
- నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న అధికారులు
- ముచ్చటగా మూడోసారి నోటిఫికేషన్ కు సిద్దపడుతున్న వైనం
- మంత్రి ఇలాఖాలో ఆరోగ్యశాఖ పనితీరుకు నిదర్శనం

5

వైద్య, ఆరోగ్య శాఖ అధికారుల చేష్టల వల్ల ఆ శాఖ పరువు బజారున పడుతోంది.. ఆరోగ్య శాఖలో ఉద్యోగాల భర్తీ కోసం ఇప్పటికి రెండు సార్లు నోటిఫికేషన్ జారీ చేసినా ఇప్పటి వరకు భర్తీ మాట దేవుడెరుగు...ఇచ్చిన నోటిఫికేషన్ రద్దయి ముచ్చటగా మూడో నోటిఫికేషన్‌కు సిద్ధం కావాల్సిన దుస్థితి ఏర్పడుతోంది...సంగారెడ్డి జిల్లాలో వైద్య, ఆరోగ్య శాఖలో నెలకొన్న ఈ దుస్థితిపై పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి జిల్లాలోనే ఇలాంటి పరిస్థితి నెలకొనడంపై విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో స్టాఫ్ నర్సులు లేక ప్రసవాలు వంద శాతం లక్ష్యాలను చేరుకోలేక పోతున్నారు. పీహెచ్సీలలో ప్రసవాలను ఏఎన్ఎంలతో చేయిస్తున్నారు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతుంది. జిల్లాలోని చాలా పీహెచ్‌సీలలో స్టాఫ్ నర్సులు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలుస్తోంది. కేవలం నోటిఫికేషన్లు జారీ చేసి సిబ్బంది నియామకం చేయకుండా కాలయాపన చేస్తూ తిరిగి రద్దవుతూనే ఉన్నాయి. ఇలా ఇప్పటి వరకు రెండసారి నోటిఫికేషన్ జారీ చేసినా నియామకం చేపట్టలేదు. ఈనెలలో నియామకాలు చేపట్టకపోతే మళ్లీ రద్దయి మూడవ సారి నోటిఫికేషన్ జారీ చేసే పరిస్థితి దాపురిస్తుందని వాపోతున్నారు. (ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)





## ప్రజాపాలన కాదు కూల్చివేతల పాలన!

### రేవంత్ సర్కార్ పై హరీష్ రావు ఫైర్

- కొల్లూరులో మహిళా దినోత్సవ వేడుకల్లో బీఆర్ఎస్ నేతలు
- కేసీఆర్ హయాంలో ముస్లింలకు గౌరవం
- మహిళల సాధికారతకు బీఆర్ఎస్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు
- కొల్లూర్ డబుల్ బెడ్రూం ఇళ్లపై భయపడొద్దు.. బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ
- మహిళలు రాజకీయాల్లోకి రావాలి – భవిష్యత్తులో అధిక అవకాశాలు

3

రామచంద్రపురం, (సిరి న్యూస్): తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కొల్లూర్ కేసీఆర్ నగర్ డబుల్ బెడ్రూం కాలనీలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సోమిరెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరయ్యారు. అలాగే ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు.

## మరో బుల్లెట్ పేల్చిన ఎమ్మెల్యే జీఎంఆర్!

- ఇప్పటివరకు ఒక లెక్క.. ఇకపై మరో లెక్క
- ఇఫ్తార్ విందులో పటాన్చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- మాజీ మంత్రి హరీష్ రావు తో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే
- పటాన్‌చెరు అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం
- డబుల్ బెడ్రూం ఇళ్లపై అన్యాయం చేస్తే ఉద్యమం తప్పదని హెచ్చరిక

2



## మహిళలకు మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి
- మహిళలు ఆర్థిక అంశాల పై పట్టు సాధించాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

4

నర్సాపూర్ (సిరి న్యూస్) కలెక్టరేట్ మందిరంలో ఘనంగా బుధవారం మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ ప్రతిమా సింగ్ నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మెదక్ మున్సిపల్ చైర్మన్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్, ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు.





# మరో బుల్లెట్ పేల్చిన ఎమ్మెల్యే జీఎంఆర్!

- ఇప్పటివరకు ఒక లెక్క.. ఇకపై మరో లెక్క
- ఇఫ్తార్ విందులో పటాన్చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- మాజీ మంత్రి హరీష్ రావు తో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే
- పటాన్‌చెరు అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం
- డబుల్ బెడ్రూం ఇళ్లపై అన్యాయం చేస్తే ఉద్యమం తప్పదని హెచ్చరిక

**రామచంద్రాపురం, మార్చి 11(సిరి న్యూస్):** ఇప్పటివరకు జరిగినది ఒక లెక్క అయితే ఇకపై మరో లెక్క ప్రారంభమవుతుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గత రెండేళ్లుగా పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం చూపిందని విమర్శించారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరులో గల కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఫేజ్-2 కాలనీలో పిల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ లలితా సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు తో కలిసి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి ఇచ్చారని గుర్తు చేశారు. కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి పనులు తప్ప గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కొత్తగా చేసిన





అభివృద్ధి కనిపించడంలేదని విమర్శించారు. పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధి కోసం కేసీఆర్ ప్రభుత్వం రూ.475 కోట్లు కేటాయించిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ నిధులను రద్దు చేసిందని ఆరోపించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివాసం ఉండడం లేదనే కారణాలతో పట్టాలను రద్దు చేసే ప్రయత్నాలు జరిగితే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. లబ్ధిదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను విక్రయించవద్దని విజ్ఞప్తి చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో మతపరమైన ప్రార్థనా స్థలాల నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. పేదల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజాపాలన కాదు..
# కూల్చివేతల పాలన!

## రేవంత్ సర్కార్ పై హరీష్ రావు ఫైర్



- కొల్లూరులో మహిళా దినోత్సవ వేడుకల్లో బీఆర్ఎస్ నేతలు
- కేసీఆర్ హయాంలో ముస్లింలకు గౌరవం
- మహిళల సాధికారతకు బీఆర్ఎస్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు
- కొల్లూర్ డబుల్ బెడ్రూం ఇళ్లపై భయపడొద్దు.. బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ
- మహిళలు రాజకీయాల్లోకి రావాలి – భవిష్యత్తులో అధిక అవకాశాలు

**రామచంద్రపురం, మార్చి 11(సిరి న్యూస్):** తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కొల్లూర్ కేసీఆర్ నగర్ డబుల్ బెడ్రూం కాలనీలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సోమిరెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరయ్యారు. అలాగే ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు భక్తితో ఉపవాసాలు ఉండి ప్రార్థనలు చేస్తారని తెలిపారు. తెలంగాణలో హిందూ-ముస్లిం సోదరభావంతో కలిసి మెలిసి జీవించడం రాష్ట్ర ప్రత్యేకత అని అన్నారు. ప్రపంచంలో కొన్ని ప్రాంతాల్లో యుద్ధ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఈ పవిత్ర రంజాన్ మాసంలో శాంతి నెలకొనాలని అల్లాను ప్రార్థించాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో ప్రతి నియోజకవర్గంలో దావత్-ఏ-ఇఫ్తార్ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ముస్లింలకు రంజాన్ తోఫా అందించారని గుర్తు చేశారు. ఇమామ్‌లు, మౌజంలకు గౌరవ వేతనాలు కూడా అందించారని తెలిపారు. ఇదే కార్యక్రమంలో మహిళా దినోత్సవం కూడా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. మహిళల సాధికారత కోసం కేసీఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని చెప్పారు. గతంలో పోలీస్ ఉద్యోగాల్లో పురుషులకే ఎక్కువ అవకాశాలు ఉండేవని, కానీ కేసీఆర్ ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిందని తెలిపారు. ఆడపిల్లల విద్య కోసం మహిళా రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయడం, కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించడం వంటి చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. మహిళలు ఉన్నత విద్యను అభ్యసించి స్వయం సమృద్ధి సాధించాలని సూచించారు. ఇంట్లో ఆడపిల్లలను కూడా మగ పిల్లలకు సమానంగా చూసి మంచి విద్య అందించాలని కోరారు. భవిష్యత్తులో మహిళలకు రాజకీయాల్లో కూడా మరిన్ని అవకాశాలు వస్తాయని, ఎంపీలు, ఎమ్మెల్యేలుగా మహిళల సంఖ్య పెరుగుతుందని అన్నారు. మహిళలకు శాసనసభల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర రాజకీయాలపై స్పందిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ఇళ్ల నిర్మాణం కన్నా కూల్చివేతలకే ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. పేదల ఇళ్లను కూల్చివేయడం సరైంది కాదని అన్నారు. కొల్లూర్ డబుల్ బెడ్రూం ఇళ్ల విషయంలో ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, ఈ ఇళ్లను ఎవరికీ గుంజుకునే హక్కు లేదని స్పష్టం చేశారు. ఈ సమస్యలను శాసనసభలో ప్రస్తావిస్తామని తెలిపారు. ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# మహిళలకు మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి
- మహిళలు ఆర్థిక అంశాల పై పట్టు సాధించాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**నర్సాపూర్ మార్చి 11 (సిరి న్యూస్)** కలెక్టరేట్ మందిరంలో ఘనంగా బుధవారం మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ ప్రతిమా సింగ్ నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మెదక్ మున్సిపల్ చైర్మన్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ , ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని, మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం, సమాజం,దేశం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని, ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు చిన్నతరహా వ్యాపారాలు ప్రారంభించి స్వయం సమృద్ధిని సాధించవచ్చని తెలిపారు. మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, రుణ సౌకర్యాలు, ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారిని ఆర్థికంగా బలపర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి ఆర్థిక స్వతంత్రం సాధించాలని పిలుపునిచ్చారు. నర్సాపూర్ ఏం ఎల్ ఏ సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..మహిళకు,పురుషులకు గతంలో చాలా వ్యత్యాసాలు ఉండేవని, ఓటు హక్కు కూడా లేదని, వీటిపై చాలామంది మహిళల పోరాటం వల్ల మహిళలకు హక్కులు కల్పించబడ్డాయి గతంలో మహిళా కమిషన్ చైర్ పర్సన్ ఉన్నప్పుడు పురుషులకు మహిళల హక్కుపై అవగాహన కల్పించినట్లు గుర్తు చేశారు. మహిళలు బలహీనులు కాదు,బలవంతులు అన్నారు మహిళలు అవకాశాలను అందింపుచ్చుకోవాలనీ. మహిళలకు నమ్మకం, ఆత్మవిశ్వాసం ముఖ్యమన్నారు.మహిళలకు మహిళా చట్టాల పై అవగాహన కల్గి ఉండాలన్నారు.అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ..మహిళల సాధికారత కోసం సమాజం



మొత్తం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు వచ్చి సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు.అనంతరం మహిళలకు శాలువ,మెమెంటో తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మాచునూరి లక్ష్మి డి డబ్ల్యు హేమ భార్గవి,జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి, షెడ్యూల్ కులాల నిర్వహణ అధికారి, విజయలక్ష్మి, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు దొంతి నరేందర్ , కార్యదర్శి రాజ్ కుమార్ , మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రజా ప్రతినిధులు మహిళలు మహిళ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించకపోతే కఠిన చర్యలు తీసుకుంటాం

- అవసరమైతే హోటల్లు సీజ్ చేస్తాం
- మున్సిపల్ కమిషనర్ శ్రావణ్..
- చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా హెచ్చరిక

**రామాయంపేట మార్చి 11, సిరి (సిరి న్యూస్ )** ప్రజలకు నాణ్యమైన ఆహారం విక్రయించాలని, లేని పక్షంలో అట్టి హోటళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని రామాయంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా సూచించారు. మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో బుధవారం ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా హోటల్లు, టిఫిన్ సెంటర్స్, తిను బండారాల విక్రయ షాపులు, ఆర్టీసీ బస్టాండ్ లో మున్సిపల్ పాలకవర్గం సభ్యులు, మున్సిపల్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు విక్రయిస్తున్న ఆహార పదార్థాలను మీరు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. హోటళ్లలో శుభ్రత, పరిశుభ్రత పాటించాలని సూచించారు. కల్తీ ఆహార పదార్థాలు విక్రయిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పలు హోటలలో తిను బాండారాలు నాణ్యత లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి కల్తీ ఆహారాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పోచమ్మల నవనీత గణేష్, మున్సిపల్ కౌన్సిలర్లు కొక్కు ప్రవీణ్ కుమార్, గుగ్లోత్ రవి, భైరం స్వప్న, చౌదరి సరిత, పుట్టి సందీప్, గజవాడ నాగరాజు, జంగంపల్లి శంకర్ గౌడ్, దేవుని రంజిత్, మద్దెల మాధవి, డాకి శ్యామల, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్, మున్సిపల్ మేనేజర్ రఘువరన్, బాలకృష్ణ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


















# నోటిఫికేషన్ ఇచ్చారు భర్తీ మరిచారు!

## వైద్య, ఆరోగ్య శాఖలో నిర్లక్ష్యానికి పరాకాష్ట

- రెండు పర్యాయాలు నోటిఫికేషన్ జారీ
- ప్రస్తుత నోటిఫికేషన్ రద్దయ్యే ప్రమాదం
- ఈనెలలో భర్తీ చేయకుంటే అంతే సంగతి
- నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న అధికారులు
- ముచ్చటగా మూడోసారి నోటిఫికేషన్ కు సిద్ధపడుతున్న వైనం
- మంత్రి ఇలాఖాలో ఆరోగ్యశాఖ పనితీరుకు నిదర్శనం

**వైద్య, ఆరోగ్య శాఖ అధికారుల చేష్టల వల్ల ఆ శాఖ పరువు బజారున పడుతోంది.. ఆరోగ్య శాఖలో ఉద్యోగాల భర్తీ కోసం ఇప్పటికి రెండు సార్లు నోటిఫికేషన్ జారీ చేసినా ఇప్పటి వరకు భర్తీ మాట దేవుడెరుగు...ఇచ్చిన నోటిఫికేషన్ రద్దయి ముచ్చటగా మూడో నోటిఫికేషన్‌కు సిద్ధం కావాల్సిన దుస్థితి ఏర్పడుతోంది...సంగారెడ్డి జిల్లాలో వైద్య, ఆరోగ్య శాఖలో నెలకొన్న ఈ దుస్థితిపై పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి జిల్లాలోనే ఇలాంటి పరిస్థితి నెలకొనడంపై విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో స్టాఫ్ నర్సులు లేక ప్రసవాలు వంద శాతం లక్ష్యాలను చేరుకోలేక పోతున్నారు. పీహెచ్సీలలో ప్రసవాలను ఏఎన్ఎంలతో చేయిస్తున్నారు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరు గారిపోతుంది. జిల్లాలోని చాలా పీహెచ్‌సీలలో స్టాఫ్ నర్సులు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలుస్తోంది. కేవలం నోటిఫికేషన్లు జారీ చేసి సిబ్బంది నియామకం చేయకుండా కాలయాపన చేస్తూ తిరిగి రద్దవుతూనే ఉన్నాయి. ఇలా ఇప్పటి వరకు రెండసారి నోటిఫికేషన్ జారీ చేసినా నియామకం చేపట్టలేదు. ఈనెలలో నియామకాలు చేపట్టకపోతే మళ్లీ రద్దయి మూడవ సారి నోటిఫికేషన్ జారీ చేసే పరిస్థితి దాపురిస్తుందని వాపోతున్నారు.**


**(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్):** సంగారెడ్డి జిల్లాలో వైద్య, ఆరోగ్య శాఖలో ఉద్యోగాల నియామకం ప్రహసనంగా మారింది. సాక్షాత్తు వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సొంత జిల్లాలోనే ఇలాంటి పరిస్థితి నెలకొందంటే రాష్ట్ర వ్యాప్తంగా పరిస్థితి ఎలావుందో అర్థం చేసుకోవచ్చు. జిల్లాలో వైద్య, ఆరోగ్యశాఖ నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలుస్తోంది. జిల్లాలో 2024 సంవత్సరంలో ఫిబ్రవరి 26వ తేదీన 97 వివిధ రకాల పోస్టుల నియమాకం కోసం నోటిఫికేషన్ జారీ చేశారు. ఇందుకు గాను మార్చి 18న మెరిట్ లిస్టును జారీ చేస్తామని ప్రకటించారు. కానీ అప్పటి డీఎంహెచ్‌వో గాయత్రీదేవి పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కోవడం, నియామకంలో కూడా అవకతవకలు జరిగాయని సిరి దినపత్రిక వెలుగులోకి తీసుకువచ్చింది. అనుకున్న సమయానికి నియామకాలు చేపట్టకుండా కాలయాపన చేయడంతో నిరుద్యోగులకు ఎదురు చూపే మిగిలింది. దీంతో నోటిఫికేషన్ రద్దయింది. తదనంతరం గాయత్రీదేవిపై శాఖాపరమైన వేటు పడడంతో నియామకాల ప్రక్రియకు బ్రేక్ పడింది. ఆమె స్థానంలో నాగనిర్మల బాధ్యతలు చేపట్టారు. అయితే మరోమారు 2025, ఏప్రిల్ 29న నోటిఫికేషన్ జారీ చేశారు. ఈసారి కొన్ని పోస్టులను కలుపుతూ మొత్తంగా 117 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారు. ఇందుకు గాను మే 3వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనుకున్న తడవుగానే అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు. తిరిగి వారి మెరిట్ లిస్టును తయారు చేసినప్పటికీ నియామకాలు మాత్రం చేపట్టడం లేదు. రెండవసారి నోటిఫికేషన్ వచ్చి సంవత్సరం పూర్తయినా ఇప్పటి వరకు పోస్టులను భర్తీ చేయడం లేదంటే వైద్య, ఆరోగ్య శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలుస్తోంది.

### నోటిఫికేషన్ మళ్లీ రద్దవుతుందా ?

వైద్య, ఆరోగ్య శాఖలో పేరుకుపోయిన అవినీతి, అధికారుల నిర్లక్ష్యం వల్ల నిరుద్యోగులకు తీరని నష్టం వాటిల్లుతుంది. జిల్లాలోని చాలా పీహెచ్‌సీలలో స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బంది లేకపోవడంతో రోగులకు సరియైన వైద్యం అందడం లేదు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ్మ ఇలాఖా అయిన సంగారెడ్డి జిల్లాలో ఇలాంటి పరిస్థితి నెలకొనడం దారుణమని విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే రెండవసారి నోటిఫికేషన్ వచ్చి సంవత్సరం పూర్తయినా పోస్టులను ఎందుకు భర్తీ చేయడం లేదో అర్థంగాని పరిస్థితి. ఈనెలలో భర్తీ చేయకపోతే నోటిఫికేషన్ మళ్లీ రద్దయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ విషయం ఆ శాఖ అధికారులకు తెలిసినా ఎందుకు పట్టించుకోవడం లేదనేది ప్రశ్నార్థకంగా మారింది. ఓవైపు సిబ్బంది కొరత, మరోవైపు ప్రసవాలను వంద శాతం ప్రభుత్వాసుపత్రుల్లోనే చేపట్టాలనే సర్కారు లక్ష్యానికి తూట్లు పడేలా ఉంది. జిల్లాలో చాలా పీహెచ్‌సీలలో ప్రసవాలను ఏఎన్ఎంలే చేపట్టడం జరుగుతుంది. ఒక్కో పీహెచ్‌సీలలో మూడు షిఫ్టులకు ముగ్గురు స్టాఫ్ నర్సులు ఉండాలి. కానీ అందుకు భిన్నంగా జిల్లాలో కొనసాగుతుంది.

### మంత్రి ఇలాఖాలో ఇంత నిర్లక్ష్యమా ?

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ్మ సొంత జిల్లాలో ఇలాంటి పరిస్థితి నెలకొంటే రాష్ట్ర వ్యాప్తంగా వైద్య శాఖ పనితీరు ఎలావుందో అర్థం చేసుకోవచ్చు. జిల్లా అధికారుల నిర్లక్ష్యం పూర్తి స్థాయిలో కొట్టొస్తుంది. రెండు పర్యాయాలు నోటిఫికేషన్ జారీ చేసినా పోస్టులను భర్తీ చేయకపోవడం వెనుక కారణాలు ఏమిటో అర్థం కావడం లేదు. రెండవసారి నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత మెరిట్ లిస్టును జిల్లా కలెక్టర్‌కు అందించడం జరిగింది. అయితే నియామకాలు చేపట్టాలనుకున్నా వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కు చెప్పి చేయాలని ప్రకటించడంతో డీఎంహెచ్‌వో కమిషనర్‌కు అనుమతి కోసం లేఖ రాశారు. అయితే ఇప్పటి వరకు అనుమతి రాకపోవడంతోనే భర్తీ చేయలేదని తెలుస్తోంది. మంత్రి దామోదర్ రాజనర్సింహ్మ స్పందించి అనుమతి ఇప్పించాలని నిరుద్యోగులు కోరుతున్నారు. ఇలావుండగా ఈనెలలో భర్తీ చేయకపోతే నోటిఫికేషన్ రద్దయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది. ఇప్పటికైనా మంత్రి స్పందించి నోటిఫికేషన్ రద్దు కాకుండా పోస్టులను భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



OFFICE OF THE COMMISSIONER OF HEALTH & FAMILY WELFARE AND MISSION DIRECTOR, NATIONAL HEALTH MISSION, TG, KOTI, HYDERABAD

Rc. No.105/A4/SPMU-NHM/2024-26, Dated:24-01-2026.

Sub:- NHM- SPMU – Instructions to stop filling up of vacancies under NHM in the Districts until further orders – Issued – Reg.

Ref:- 1. Note approved by CHFW & MD NHM, TG, Hyderabad in note file FNo.105/A4/SPMU-NHM/2024-26

********


It is informed that, all the District Medical and Health Officers and Superintendents of District Headquarters Hospitals in the State of Telangana are hereby informed that No recruitments should be taken up under National Health Mission in the districts until further orders.

The District Medical and Health Officers and Superintendents of District Headquarters Hospitals shall follow the above instructions scrupulously and without any deviation.

Sd/- Dr.S.Sangeeta Satyanarayana, IAS
Commissioner, H&FW &
Mission Director, NHM.

//Attested//
24/01/26
Chief Administrative Officer (NHM)

To
All District Medical & Health Officers in the State of Telangana.
All the Superintendents District Headquarters Hospitals in the State of Telangana



**Guidelines for recruitment of vacancies under National Health Mission**

1) Recruitment shall be done 97 post of vacancies in various categories as per the details enclosed in the District Sangareddy. On contract and out sourcing basis.
2) Applications are hereby invited by the District Selection Committee headed by the District Collector & District Magistrate Sangareddy from the eligible applicants to the vacant posts.

3)Age:
The minimum age is 18 years and the maximum age is 46 years in terms of G.O.Ms.No.30 dated 08-02-2024 of General Administration (Services-A) Department, Government of Telangana. The minimum and maximum age shall be reckoned as on 01.07.2024 with the following relaxations allowed for reckoning the maximum age limit as per rules in force:
(1)For S.Cs., S.Ts& BCs & EWS Relaxation of (05) years.
(2) For Ex-service men relaxation of (3) years and length of service in armed forces (applicable only for the posts of Medical Officers)
(3) For NCC (who worked as Instructor in NCC) relaxation of (3) years and length of service in NCC
(4) For Physically challenged persons relaxation of 10 (ten) years.


4) The suitable qualifications for the vacant posts shall be as per Government guidelines.

5) Method of Recruitment
Recruitment shall be done by the District Selection Committee on behalf of the concerned District Health Society, for all the vacant positions.

**For the posts of MLHPs., the guidelines for recruitment issued by this Office in Lr.Rc.No.96/NUHM/HWC/NHM/2017, dated: 06.09.2022 shall be followed (For age the guidance issued at "3)Age " shall be followed).**

Other than MLHP positions, the following guidelines shall be followed:

6) Selection will be done on Merit Basis and based on the following criteria:
(i) Merit Lists shall be prepared separately for each of the categories of posts.
(ii) Total marks are 100 of which 90 marks will be allotted basing on the marks obtained in qualifying examination and 10 marks will be awarded for the age. Weight-age for age will be reckoned from 18 years of age of the candidate. 0.5 mark will be awarded for one completed year of age with a maximum of 10 marks. The age will be reckoned as on 01-07-2024. (Example 1. If a candidate completes 20 years as on 01-07-2024, he/she will be awarded 1.0 mark; Example 2. If a candidate completes 30 years of age as on 01-07-2021, he/she will be awarded 6.0 marks; Example 3. If a candidate completes 40 years of age as on 01-07-2024, he/she will be awarded 10.0 marks).



**Details of Vacant posts and Eligibility criteria**

1) Recruitment shall be done 117 posts of vacancies (contract and Out sourcing) in various categories as per the details enclosed in the District Sangareddy. Recruitment shall be done by the District Selection Committee on behalf of the concerned District Health Society, for all the vacant positions

2) Applications are hereby invited by the District Selection Committee headed by the District Collector & District Magistrate Sangareddy from the eligible applicants to the vacant posts.

3) The minimum age is 18 years and the maximum age is 46 years in terms of G.O.Ms.No.30 dated 08-02-2024 of General Administration (Services-A) Department, Government of Telangana. The minimum and maximum age shall be reckoned as on 01.07.2024 with the following relaxations allowed for reckoning the maximum age limit as per rules in force:

(1) For S.Cs., S.Ts& BCs & EWS Relaxation of (05) years.
(2) For Ex-service men relaxation of (3) years and length of service in armed forces (applicable only for the posts of Medical Officers)
(3) For NCC (who worked as Instructor in NCC) relaxation of (3) years and length of service in NCC
(4) For Physically challenged persons relaxation of 10 (ten) years.

4) The suitable qualifications for the vacant posts shall be as per Government guidelines.

5) How to Apply

(i) Application forms along with instructions can be down loaded from the official web site of the Sangareddy District. **https://sangareddy.telangana.gov.in**
(ii) Filled in application form shall be submitted in person or through registered post to the respective District Medical & Health Officer Sangareddy District to which the candidate is applying. Applications which are received after due dates will be summarily rejected. District Selection Committee is not responsible for post delays.
(ii) Self attested copies of the following Certificates should be enclosed along with the application form:

| | |
|---|---|
| 1 | S.S.C /Date of Birth Certificate issued by the Competent Authority of the Government, for proof of age. |
| 2 | Intermediate or 10+ 2 examination. |
| 3 | Qualifying Examination Pass Certificate. |

# అవినీతికి తావు లేకుండా సుపరిపాలన అందించాలి

- తెలంగాణలో పదేళ్లు ఎలాంటి అభివృద్ధి జరగలేదు
- దోచుకోవడం... దాచుకోవడమే టిఆర్ఎస్ పనిగా పెట్టుకుంది
- రామాయంపేట మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు ఇస్తా
- ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు వెల్లడి





**రామాయంపేట, మార్చి 11 (సిరి న్యూస్ )** 10 సంవత్సరాలు తెలంగాణలో పాలించిన టిఆర్ఎస్ పార్టీ హాయంలో దోచుకోవడం.. దాచుకోవడం తప్ప ఎలాంటి అభివృద్ధి జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుపేదలకు సొంతింటి కల నెరవేరుస్తున్నామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో బుధవారం మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే రోహిత్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్ శ్రవణ్, మేనేజర్ రఘువరన్,బాలకృష్ణ పాల్గొన్నారు. మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలపై ఈ సమావేశంలో చర్చించారు. ప్రధానంగా త్రాగునీటి సమస్య, రోడ్లు, డ్రైనేజ్ సమస్యలపై సమావేశంలో చర్చించారు. మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయాలని కౌన్సిల్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ..గత పది సంవత్సరాలుగా రామయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి చెందలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామన్నారు. రెవిన్యూ డివిజన్ కేటాయిస్తున్నట్టు కాగితాలకే గత ప్రభుత్వం పరిమితం చేసిందని.. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో రెవిన్యూ డివిజన్ విషయం తమ పార్టీ ప్రస్తావించలేదని తెలిపారు. అయినా కూడా టిఆర్ఎస్ పార్టీ వారు మధ్యలో విడిచిపెట్టిన రెవెన్యూ డివిజన్ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఈ విషయంలో సీఎం సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే రోహిత్ రావు తెలిపారు. రాబోవు రోజుల్లో రెవిన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తామని, మున్సిపాలిటీ పరిధిలో నిరుపేదలకు 204 ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామని. రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలకు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని, రాష్ట్రంలో త్రాగునీటి ప్రాజెక్టుల పేరుతో నిర్మాణం చేసి కోట్ల రూపాయలు దోచుకున్నారని, తెలంగాణ ప్రజలకు ఒక్కొక్కరి తల పైన రెండు లక్షల అప్పు చేసి ప్రజలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గతంలో లాగా కాకుండా... మీరు ఏమిటో ప్రజలకు చూపెట్టండి.. కొత్త పాలకవరానికి ఎమ్మెల్యే రోహిత్ రావు సూచన

రామాయంపేట మున్సిపాలిటీలో గతంలో జరిగిన అవినీతి అక్రమాలకు తావు లేకుండా అభివృద్ధి ఏమిటో ప్రజలకు చూపెట్టాలని కొత్త పాలకవర్గానికి మెదక్ ఎమ్మెల్యే సూచించారు. ప్రజలందరూ నన్ను..మిమ్మల్ని నమ్మి మనకు ఓటు వేసి గెలిపించారని,వారి నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లో మమ్ము చేయకుండా అభివృద్ధి వైపు సభ్యులు పరుగులు తీయాలని కోరారు.. మీరు అభివృద్ధి వైపు దృష్టి పెట్టండి... మీ వెనుక నేను ఉంటాను...ప్రత్యేక నిధులు కేటాయిస్తాను...అని ఆయన అన్నారు.

## మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు...


రామాయంపేట పట్టణంలోని మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తో పాటు నూతనంగా ఎన్నికైన మున్సిపల్ పాలకమండలి సభ్యులందరూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం నాడు జరిగిన మున్సిపల్ పాలక మండలి మొదటి సమావేశానికి ఆయన హాజరయ్యారు.. ముందుగా ఆయన మహంకాళి దేవాలయానికి చేరుకున్నారు. అక్కడ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుండి ఎమ్మెల్యే పాదయాత్ర ద్వారా మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య, వైస్ చైర్ పర్సన్ పోచమ్మల నవనీత గణేష్, కౌన్సిలర్ లు గజవాడ నాగరాజు గుప్తా, కోక్కు ప్రవీణ్ కుమార్, జంగంపల్లి శివ శంకర్ గౌడ్, దేవుని రంజిత్, డాకి శ్యామల స్వామి,పుట్టి సందీప్, చౌదరి చరిత, మద్దెల మాధవి రమేష్, రవి నాయక్, బైరం స్వప్న కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాపు యాదగిరి, పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతల స్వామి, మహంకాళి దేవస్థానం పాలకమండలి సభ్యుడు దారం సంతోష్ గుప్తా, పార్టీ నాయకులు కిష్టారెడ్డి, పిట్ల ప్రకాష్, గంగారం, దేమే యాదగిరి, కంభంపాటి విప్లవ్ కుమార్, యాద నాగరాజు,











# వేసవిలో తాగునీటికి ప్రత్యేక చర్యలు



- 8వ వార్డులో మినరల్ వాటర్ ప్లాంట్ పునరుద్ధరణ
- మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్
- వార్డు కౌన్సిలర్ బెంబడి సంజీవ రెడ్డి

**గుమ్మడిదల, మార్చి 11 (సిరి న్యూస్) :** వేసవికాలంలో పురపాలక సంఘం పరిధిలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ తెలిపారు. గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని అన్నారం 8వ వార్డులో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ గత కొన్ని నెలలుగా సాంకేతిక సమస్యల కారణంగా పనిచేయకుండా నిలిచిపోయింది. వార్డు కౌన్సిలర్ బెంబడి సంజీవ రెడ్డి చొరవతో ప్లాంట్‌కు మరమ్మత్తులు చేసి తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నారు. వార్డు కౌన్సిలర్ సంజీవ రెడ్డి ఆధ్వ ర్యంలో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, వార్డు కౌన్సిలర్లు, నాయకులు మరియు స్థానిక ప్రజల సమక్షంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, వేసవికాలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పురపాలక సంఘం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా భవిష్యత్తులో కూడా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. వార్డు కౌన్సిలర్లు తుపాకుల రాధిక, మేడిపల్లి మురళి, ఆర్ల కిషన్, గోకర్ నిర్మల గౌడ్, మద్ది సోనీ రెడ్డి, నాయకులు రుక్మారెడ్డి, జయశంకర్ గౌడ్, వెంకట్రాం రెడ్డి, తుపాకుల రాజు, హుస్సేన్, మద్ది శేఖర్ రెడ్డి, యువకులు, మహిళలు, గ్రామస్తులు హాజరయ్యారు.

# ఇంద్రేశం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



**పటాన్ చెరు, మార్చి 11 (సిరిన్యూస్) :** మండల పరిధి లోని స్థానిక ఇంద్రేశం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బుధవారం నాడు స్వయంపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠశాల బాధ్యతలను నిర్వహించారు. ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన విద్యార్థులు పాఠశాల పాలనా యంత్రాంగంలో భాగంగా విద్యార్థులు వివిధ హోదాల్లో బాధ్యతలు స్వీకరించారు. హెడ్ మాస్టర్ గా లోకేశ్వర్ మండల విద్యాధికారి గా దివ్యశ్రీ, జిల్లా విద్యాధికారి గా వెన్నెల లు వ్యవహరించారు. ఈ సందర్భంగా స్కూల్ హెడ్ మాస్టర్ ఏనుగు శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. క్రమశిక్షణే విజయానికి మార్గం అని అన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పెద్దలను, గురువులను గౌరవించే సంస్కారాన్ని అలవర్చు కోవాలన్నారు. క్రమ శిక్షణతో కూడిన జీవనం గడుపుతూ, స్పష్టమైన లక్ష్యం వైపు పయనిస్తేనే ఉన్నత శిఖరాలను చేరుకోవడం సాధ్యమవుతుందని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్ఫూర్తి నిచ్చే వివిధ రకాల పుస్తకాలను 7 వ తరగతి విద్యార్థుల సౌజన్యంతో చైర్మన్ బండి శాంతి చేతుల మీదుగా 8 వ తరగతి విద్యార్థులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి శాంతి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, సాయిలు, శారద, రేవతి, లక్ష్మణ్ రావు, సునీత, ఎల్లారెడ్డి, మౌనిక, కల్పన, లాస్య, సుచరిత, శిరీష తదితరులు పాల్గొని విద్యార్థుల ప్రతిభను అభినందించారు. విద్యార్థులు బోధనలో చూపిన చొరవను అందరూ కొనియాడారు.

# పెన్షన్ పంపిణీకి ప్రత్యేక ఏర్పాట్లు




**గుమ్మడిదల, మార్చి 11 (సిరి న్యూస్) :** వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఎండలోనూ వర్షంలోనూ ఇబ్బందులు పడకుండా వారికి సౌకర్యవంతమైన వాతావరణంలోనే పెన్షన్ అందించేలా చర్యలు తీసుకున్నామని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ తెలిపారు. ఇప్పటి వరకు పోస్టాఫీస్ కార్యాలయంలో పెన్షన్లు పంపిణీ చేయబడుతుండగా అక్కడ సరైన వసతులు లేకపోవడంతో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు గంటల తరబడి నిలబడి పెన్షన్ తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యను గుర్తించిన మున్సిపల్ పాలకవర్గం గ్రామంలోని మహిళా సంఘం కార్యాలయంలోనే పెన్షన్ పంపిణీ నిర్వహించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆయన చెప్పారు. లబ్ధిదారులు సౌకర్యంగా కూర్చుని తమ పెన్షన్ పొందే విధంగా చర్యలు తీసుకోవడం ద్వారా వారికి కలిగే ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు. బుధవారం వార్డు కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యుల సమక్షంలో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు ఆకుల మాధవి, కత్తుల రమేష్, మేడిపల్లి మురళి, నాయకులు మంద భాస్కర్ రెడ్డి, హుస్సేన్, సారెడ్డి వెంకట్రాం రెడ్డి, ఆకుల సత్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, మద్ది శేఖర్ రెడ్డి, దాసరి ఆంజనేయులు యాదవ్, మహిళా సంఘాల మహిళలు, నిర్వాహకులు, పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో వెల్లివిరిసిన సోదరభావం



**పటాన్ చెరు, మార్చి 11, (సిరి న్యూస్) :** పటాన్‌చెరు పట్టణంలో మతసామరస్యం వెల్లివిరిసింది. కుల మతాలకతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలనే ఉన్నత ఆశయంతో... రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్య రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. స్థానిక ముస్లిం మైనారిటీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమం గంగా, జమునా తెహజీబ్‌కు అద్దం పట్టింది. ఆయన మాట్లాడుతూ... పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణకు, త్యాగానికి మరియు భక్తికి నిదర్శనమని పేర్కొన్నారు. ముస్లిం సోదరులు నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేస్తూ, సమాజ శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేయడం అభినందనీయమన్నారు. ముస్లిం సోదరులు ఇచ్చే ఇఫ్తార్ విందు కేవలం ఒక భోజనం మాత్రమే కాదనీ, అది విభిన్న వర్గాల మధ్య సోదర భావాన్ని పెంపొందించే గొప్ప వేదిక అని ఆయన కొనియాడారు. ఇఫ్తార్ వేడుకలో ముస్లిం మత పెద్దలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు ముస్లిం సోదరులతో కలిసి ఆత్మీయంగా ముచ్చటించారు. సాయంత్రం నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు అందరూ కలిసి ఇఫ్తార్ విందును ఆరగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మైనారిటీ సోదరులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెండో రోజు కొనసాగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ క్రీడోత్సవాలు




**పటాన్ చెరు, మార్చి 11 (సిరి న్యూస్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని.. పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం వేదికగా ఏర్పాటు చేసిన మహిళా క్రీడోత్సవాలు రెండో రోజు ఘనంగా కొనసాగాయి. ఎమ్మెల్యే జిఎంఆర్, తన సతీమణి గూడెం యాదమ్మ తో కలిసి స్వయంగా వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా పటాన్ చెరు పట్టణం వేదికగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నిత్యం కుటుంబ నిర్వహణ, ఉద్యోగం వంటి బాధ్యతలతో క్షణం తీరిక లేకుండా ఉండే మహిళల కోసం క్రీడోత్సవాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 12 వ తేదీ గురువారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నియోజకవర్గ స్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీలు, డివిజన్ల పరిధిలోని మహిళలందరూ వేడుకల్లో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. క్రీడోత్సవాల్లో విజేతలుగా నిలిచిన వారందరికీ బహుమతులు అందించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విజయ్ కుమార్, విజయ్ భాస్కర్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, హారిక విజయ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు, మహిళలు పాల్గొన్నారు.

# పశువైద్య సేవలు అందక రైతుల ఇబ్బందులు

**మునిపల్లి, మార్చి 11 (సిరి న్యూస్) :** మునిపల్లి మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో పశువులకు సకాలంలో వైద్యం అందించేందుకు ఏర్పాటు చేసిన గోపాలమిత్ర వ్యవస్థ రోజురోజుకు బలహీనపడుతోంది. మండలంలో ఒక్క గోపాలమిత్ర కూడా లేకపోవడంతో పశువులకు సకాలంలో వైద్య సేవలు అందడం లేదు. దీంతో సమీపంలోని పశువైద్య కేంద్రాలకు వెళ్లలేని పశువులు వైద్యం అందక మృత్యువాత పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన మునిపల్లిలో పశువైద్య కేంద్రం ఉండగా కంకోల్, పెద్ద చల్మడ, తాటిపల్లి గ్రామాల్లో పశువైద్య ఉపకేంద్రాలు ఉన్నాయి. అయితే తాటిపల్లి పశువైద్య ఉపకేంద్రం పరిధిలోని గ్రామాలు దూరంగా ఉండటంతో పాటు రోడ్డు రవాణా సదుపాయం సరిగా లేకపోవడం వల్ల అక్కడికి ఉద్యోగులు వెళ్లి వైద్య సేవలు అందించడం కష్టంగా మారుతోంది. స్థానికంగా గోపాలమిత్రలు ఉంటే పశువులకు తక్షణ వైద్య సేవలు అందే అవకాశముందని గ్రామస్తులు చెబుతున్నారు. ప్రస్తుతం పశువులకు కృత్రిమ గర్భధారణ, వివిధ రకాల టీకాలు వంటి సేవలు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మునిపల్లి మండలంలో గోపాలమిత్రలను వెంటనే నియమించాలని రైతులు కోరుతున్నారు.

# కొల్చారంలో ప్రజాపాలన ప్రగతి నివేదిక

- ప్రత్యేక శిబిరం ద్వారా డాక్టర్ల చేత ప్రత్యేక కార్యక్రమాలు



**కొల్చారం మార్చి 11 (సిరిన్యూస్) :** మండల కేంద్రమైన కొల్చారంలో బుధవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల అనుసరించి "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొల్చారం నందు వైద్య శిబిరము నిర్వహించడం జరిగింది ఈ వైద్య శిబిరానికి వివిధ రకాల స్పెషలిస్ట్ డాక్టర్లు 1 డాక్టర్ శ్రేయ గైనకాలజిస్ట్, 2. డాక్టర్ వైష్ణవి పిల్లల వైద్య నిపుణురాలు, డాక్టర్ రవళి కంటి నిపుణురాలు, డాక్టర్ వర్ష ఆర్థోపెడిక్ గారు, డాక్టర్ రాఘవేందర్ జనరల్ ఫిజీషియన్ గారు, డాక్టర్ రాజశేఖర్ డెంటల్ విచ్చేసి మన ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న వివిధ గ్రామాలను వచ్చిన ప్రజలను అందర్నీ పరీక్షించి అందించడం జరిగింది ల్యాబ్ పరీక్షలు కూడా చేయించడం జరిగింది అదే విధంగా ఎవరికైనా ఇంకా సమస్యలు ఉంటే GGH మెదక్ కు రిఫరల్ చేయడం జరిగింది ఈరోజు చూపించుకున్న పేషంట్ల సంఖ్య 215 మందిని చూడడం జరిగింది అదేవిధంగా ఈరోజు క్యాంపును ఆకస్మికంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ సందర్శించి పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్



రమేష్ నాయక్ ఎస్ మదన్మోహన్ ఎం పి హెచ్ ఇ ఓ సూపర్వైజర్స్ మార్తా,యేసుమని, శాంతి కుమార్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేయుచున్న సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# పదేండ్ల బాలికపై అత్యాచారయత్నం

- బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడిన యువకుడిపై పోలీసులు కేసు నమోదు



**శివంపేట్ మార్చ్ 11 ( సిరి న్యూస్):** శివంపేట మండల కేంద్రంలోని సికింద్రాపూర్ గ్రామంలో అదే గ్రామానికి చెందిన చేగురి అంజనేయులు పది సంవత్సరాల బాలికపై అత్యాచారానికి ప్రయత్నించడంతో ఆ విషయం ని గ్రామస్తులు తెలుసుకోవడంతో ఆ యువకుడిని చితకబాది పోలీసులకు అప్పగించారు. పోలీసులు విచారించి యువకుడిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ఇసుక వేలం ద్వారా 4.15 లక్షలు



**పాపన్నపేట్, మార్చి 11, (సిరి న్యూస్):** అక్రమ ఇసుక వేలం ద్వారా రూ.4లక్షల 15వేల 935/- ఆదాయం వచ్చినట్లు పాపన్నపేట తహసిల్దార్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం రోజు మాట్లాడుతూ పాపన్నపేట మండల పరిధిలోని గాజుల గూడెం గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన 237ట్రాక్టర్ల ఇసుకను వేలం వేయగా గ్రామానికి చెందిన ప్రతాప్ గౌడ్ అనే వ్యక్తి అత్యధికంగా వేలం పాట పాడి రూ.4లక్షల 15వేల 935/-లకు దక్కించుకున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పాపన్నపేట రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్తు స్వామీ, గ్రామ ప్రజలు బాలాగౌడ్, గుణిశెట్టి మల్లేశం, పార్థివ రెడ్డి, మంగలి మురళి తదితరులు పాల్గొన్నారు.

# అప్పాజీపల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

- విద్యార్థులు ఉపాధ్యాయులైన వేల



**కొల్చారం గురువారం, 11 (సిరి న్యూస్) :** కొల్చారం మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామంలోని స్థానిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు డీఈవోగా ఎంఈఓ గా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి ఒక రోజు పాటు పాఠశాల నిర్వహణను చేపట్టారు. తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ ఉపాధ్యాయుల బాధ్యతలను ప్రత్యక్షంగా అనుభవించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు బాధ్యతలను తెలుసుకోవడానికి స్వయం పరిపాలన దినోత్సవం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఉపాధ్యాయుల వృత్తి గొప్పదనాన్ని ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు అవగాహన చేసుకుంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలను బోధించడంతో పాటు పాఠశాల నిర్వహణలో కూడా చురుకుగా పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నారాయణతో పాటు ఉపాధ్యాయులు శ్వేతా రాణి, భాగ్యమ్మ, మాధవి, భవాని, సంపత్ రాజ్, చైతన్య, నిఖిత, సావిత్రి, ప్రవళిక తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళ ఆత్మహత్య



**పాపన్నపేట్ మార్చి 11 (సిరి న్యూస్) :** ఓ మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని నార్సింగి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం గ్రామానికి చెందిన ధారబోయిన కృష్ణ, మాధవి(23)లకు ఒక కుమారుడు ఉన్నారు. కృష్ణ వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గత కొన్ని రోజులుగా మాధవి ఆరోగ్యం సరిగా ఉండటం లేదు. ఇంటి ఆర్థిక పరిస్థితి సైతం సరిగా లేకపోవడంతో ఈ క్రమంలో మనస్తాపం చెందిన మాధవి మంగళవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కాసేపటికి గమనించిన కుటుంబీకులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతురాలి తండ్రి స్వామి ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# అంతర్జాతీయ స్థాయి పోటీలో విద్యార్థుల ప్రతిభ

**టేక్మాల్ మార్చ్ 11:సిరి న్యూస్:** అంతర్జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీలో తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను కనబర్చారు. ముంబైకి చెందిన రంగోత్సవ్ సంస్థ జనవరిలో నిర్వహించిన ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన 38 మంది విద్యార్థులు తమ ప్రావీణ్యాన్ని ప్రదర్శించారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుంకరి సాయిలు, కోఆర్డినేటర్ జలీల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలకు చెందిన 38 మంది విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి చిత్రకళా పోటీల్లో బహుమతులను సాధించారని తెలిపారు. వివిధ అంశాలలో అనగా గ్రీటింగ్ కార్డ్ మేకింగ్, టాటూ మేకింగ్, హ్యాండ్ రైటింగ్, కార్టూన్ మేకింగ్, స్కెచింగ్, వంటి పలు అంశాలలో పోటీలను నిర్వహించినట్లు తెలిపారు.




అందులో వైష్ణవి మొదటి బహుమతి, అలేఖ్య, ఆయేషా ఫాతిమ, స్నిగ్ధ లకు ద్వితీయ బహుమతి వచ్చిందన్నారు. మిగతా వారికి అంశాల వారిగా బహుమతులను గెలుపొందినట్లు తెలిపారు. ప్రతిభకనబర్చిన విద్యార్థులను ప్రిన్సిపాల్ తోపాటు ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా గోవులను తరలిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు

- పెద్ద శంకరంపేట ఎస్ ఐ ప్రవీణ్ రెడ్డి



**పెద్ద శంకరంపేట, మార్చి 11 (సిరి న్యూస్):** అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా రెండు గోవులను, ఒక దూడను తరలిస్తున్న ఇద్దరు పై కేసు నమోదు చేసి నట్లు పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపారు. బుధవారం మొయినాబాద్ నుండి మహారాష్ట్ర లోని డేగ్లూర్ కు వాహనంలో అక్రమంగా గోవులను తరలిస్తుండగా పీట మండల పరిధి లోని కోలపల్లి టోల్ ప్లాజా వద్ద వారిని పట్టుకుని విచారించడం జరిగిందన్నారు. గోవులకు సంబంధించి ఎలాంటి అనుమతులు లేకపోవడంతో గోవులను సమీపంలోని గోశాల తరలించడంతో పాటు అక్రమంగా గోవులను తరలిస్తున్న షఫీ, మోసిన్ అనే ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు..



# పారిశుధ్యంపై ప్రత్యేక నిఘా.!



- ప్రతి వార్డులో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- మెదక్ మున్సిపల్ చైర్మన్ కానుగు రాధికా

**మెదక్ మార్చి,11(సిరిన్యూస్):** మెదక్ లోని ప్రతి వార్డులో పరిసరాల పరిశుభ్రత పాటించాలని,పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దాలని మెదక్ మున్సిపల్ చైర్మన్ కానుగు రాధికా, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టుచున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం మెదక్ పట్టణం లోని 21, 22 మరియు 23 వార్డులలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు.తదుపరి పట్టణంలోని చిల్డ్రన్స్ పార్క్ వద్ద గల పబ్లిక్ టాయిలెట్ ను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి తనిఖీ చేశారు.అక్కడ కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేయటకు మున్సిపల్ ఏఈ గారిని ఆదేశించారు. మరియు పబ్లిక్ టాయిలెట్ పరిసరాలను శుభ్రం చేయించారు. పట్టణంలోని వివిధ హోటళ్లను, రెస్టారెంట్లను తనిఖీ చేసి ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, ఆహార పదార్థాలు నిల్వ ఉంచరాదని, ప్లాస్టిక్ వాడ కూడదని ఆదేశించడం జరిగిందన్నారు. పైవార్డులలో నిర్వహించిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలలో సంబంధిత వార్డు కౌన్సిలర్లు ఇతర నాయకులు, మున్సిపల్ కమిషనర్, శానిటేషన్ సిబ్బంది, ఆర్ పి లు,సిబ్బంది మరియు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హోరా హోరీగా కుస్తీ పోటీలు



- గెలుపొందిన విజేతకు వెండి కడియాన్ని బహుకరించిన గ్రామ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్

**టేక్మాల్ మార్చ్ 11:( సిరి న్యూస్) :** టేక్మాల్ గ్రామంలో దుర్గమ్మ, పోచమ్మ జాతర సందర్భంగా కుస్తీ పోటీలను ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం హోళీ పండుగ తర్వాత ఐదవ రోజు నుంచి ఐదు రోజుల పాటు దుర్గమ్మ, పోచమ్మ జాతర ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. మొదటి రోజున బోనాలు, రెండవ రోజున బండ్ల ఊరేగింపు, మూడవ రోజున బండి షిడి కార్యక్రమాలను నిర్వహించారు. నాల్గవ రోజైన బుధవారం ఉదయం దుర్గమ్మ పోచమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం నుంచి కుస్తీ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు తెలంగాణలోని పలు జిల్లాలతో పాటు పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర నుంచి మల్లయోధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కేరింతల మధ్యన ఉత్సాహంగా జరిగిన ఈ పోటీల్లో మల్లయోధులు తలపడ్డారు. ఒకరికి మించి ఒకరు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించడంతో చూడటానికి వచ్చిన జనం కేరింతలతో సందడిగా మారింది. పోటీలో గెలుపొందిన మల్లయోధులను నిర్వాహకులు బహుమతులను అందజేశారు. లాతూర్ కు చెందిన అభిషేక్ గెలుపొందాడు. అతనికి వెండి కడియాన్ని టేక్మాల్ గ్రామ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్ గ్రామ పెద్దలతో కలిసి బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప, నాయకులు సుబేదారి మాన్ కిషన్, కమ్మరి సిద్దయ్య, ఆకులపల్లి పాపయ్య, కుమ్మరి ధనుంజయ, సాగర్, రాజు, సత్యం, మతిన్, రాములు, శివ గౌడ్, సాయి శేషు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### పారిశుధ్య పనులను పరిశీలించిన

# పేట మండల ప్రత్యేక అధికారి



**పెద్ద శంకరంపేట, మార్చి 11, (సిరి న్యూస్) :** ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా పెద్ద శంకరంపేట లోని కస్తూర్బా గాంధీ విద్యాలయం. మోడల్ స్కూల్ పాఠశాలలను పేట మండల ప్రత్యేక అధికారి, జిల్లా సివిల్ సప్లై డిఎం జగదీష్ బుధవారం పారిశుద్ధ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం పేట రైతు వేదికలో నిర్వహిస్తున్న వార్డు సభ్యుల శిక్షణ శిబిరానికి పాల్గొని గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర ఎంతో కీలకమని గ్రామాల అభివృద్ధికి వార్డు సభ్యులు పాటు పడాలన్నారు. ఆయన వెంట పేట ఎంపీడీవో క్రాంతి కుమార్, పేట సర్పంచ్ జంగం రేణుక శ్రీనివాస్, కేజీబీవీ ప్రిన్సిపాల్ విజయ, ఎంపీఓ జాకీర్ హుస్సేన్. ఈవో వెంకట రాములు. అంగన్వాడి టీచర్లు సరళ, సుజాత, స్వరూప, తదితరులు పాల్గొన్నారు..

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**పటాన్ చెరు, మార్చి 11 (సిరి న్యూస్) :**మండల పరిధిలోని ఇంద్రేశం గ్రామ శివారులోని ఒక వెంచర్ నందు గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యం అయినట్లు పటాన్ చెరు సీ ఐ వినాయక్ రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో ఇంద్రేశం గ్రామ శివారులోని దుర్గారెడ్డి వ్యవసాయ పొలం పక్కన ఉన్న మూన్ సిటీ వెంచర్ నందు ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృత దేహం లభ్యమయిందన్నారు . ఈ గుర్తు తెలియని వ్యక్తి వయసు వయసు సుమారు 30 నుండి 35 సంవత్సరాలు ఉంటుందన్నారు. శవం కుళ్ళిపోయిన స్థితిలో ఉండి మొఖం గుర్తు పట్ట లేకుండా మారిందన్నారు. ఈ వ్యక్తి రైట్ హ్యాండ్ షోల్డర్ మీద హనుమాన్ టాటూ, ఛాతి మీద, మామ్, డ్యాడ్, అని ఇంగ్లీష్ లో టాటూ ఉంది. రైట్ హ్యాండ్ కి మెటల్ కడియం, మెడలో గదా తాయత్తు ఉండి, మృతుడి ఒంటిపై బట్టలు చూడగా బ్లాక్ కలర్ టీ షర్ట్ బ్లాక్ కలర్ ఫుల్ నెక్కర్ ఉన్నాయన్నారు. కావున ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తిస్తే కింది నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఫోన్ నెంబర్లు 87126 61839, 87125 83468.

# తెల్లాపూర్ రైల్వేస్టేషన్‌కు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి స్థల పరిశీలన




**రామచంద్రపురం (సిరి న్యూస్ 11) :** ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని తెల్లాపూర్ రైల్వే స్టేషన్‌లో రైల్వే ట్రాక్ దాటేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి చర్యలు ప్రారంభమయ్యాయి. మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు చొరవతో సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు బుధవారం స్టేషన్‌లో స్థల పరిశీలన నిర్వహించారు. ఈసందర్భంగా సౌత్ సెంట్రల్ రైల్వే సీనియర్ డివిజనల్ ఇంజనీర్ రితేష్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు తెల్లాపూర్ రైల్వే స్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి సంబంధించిన ప్రదేశాన్ని పరిశీలించి సర్వే చేపట్టారు. రైల్వే ట్రాక్‌ను సురక్షితంగా దాటేందుకు ప్రయాణికులకు ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లేపల్లి రాజేందర్ రెడ్డి, బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు రాము గౌడ్, శంషాబాద్ రాజు, నర్సింహ రెడ్డి, ప్రవీణ్, కోటి రవి, ఎంఐజీ అధ్యక్షుడు అజ్జిం, రామచంద్ర రెడ్డి, ముఖేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## భక్తుల కొంగు బంగారం

# రామాయపేట పెద్దమ్మ తల్లి




**రామాయంపేట మార్చి 11 (సిరి న్యూస్):** ముప్పై నాలుగు సంవత్సరాల క్రితం ముదిరాజ్ సంఘం నాటిన భక్తి మొక్క.. నేడు మహావృక్షమై భక్తుల కోర్కెలు తీరుస్తోంది. రామాయంపేట మున్సిపాలిటీ నడిబొడ్డున వెలసిన శ్రీ జ్యేష్ఠ లక్ష్మీనారాయణ (శ్రీ పెద్దమ్మ తల్లి) ఆలయం నేడు మెదక్ జిల్లాలోనే ఒక ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతోంది. ఈ నెల 13 నుంచి ప్రారంభం కానున్న 34వ వార్షికోత్సవ జాతర ఉత్సవాలకు రామాయంపేట ముస్తాబైంది.

### ముదిరాజ్ సంఘం సంకల్పం.. భక్తుల నమ్మకం :

సుమారు మూడు దశాబ్దాల క్రితం రామాయంపేటలోని ముదిరాజ్ సంఘం పెద్దలు ఒక పవిత్ర సంకల్పంతో ఈ ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. నాటి నుండి నేటి వరకు, కులమతాలకు అతీతంగా భక్తులందరినీ ఆకర్షిస్తూ, ఆపదలో ఉన్నవారికి అమ్మవారు కొంగుబంగారమై రక్షణ కల్పిస్తున్నారని ఇక్కడి ప్రజల ప్రగాఢ విశ్వాసం. ప్రతి ఏటా నిర్వహించే ఈ వార్షికోత్సవాలు, రామాయంపేట ప్రజలకు అత్యంత ప్రీతిపాత్రమైన వేడుకలు..

### రెండు రోజుల ఆధ్యాత్మిక సంబరం :

ఈ నెల 13వ తేదీ నుండి రెండు రోజుల పాటు రామాయంపేట పట్టణం ఆధ్యాత్మిక పండగ వాతావరణాన్ని సంతరించుకోనుంది. లోక కల్యాణార్థం నిర్వహించే ఈ వేడుకను వీక్షించేందుకు భక్తులు వేల సంఖ్యలో తరలిరానున్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగే ఈ కళ్యాణ మహోత్సవం భక్తులకు కనువిందు చేయనుంది. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా మహిళలు నెత్తిన బోనాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకునే దృశ్యం భక్తి పారవశ్యాన్ని నింపుతుంది. జాతరలో అత్యంత ఆకర్షణీయమైన ఘట్టం ఎడ్లబండ్ల ఊరేగింపు. గజ్జెల సవ్వడితో, రంగురంగుల అలంకరణలతో సాగే ఈ ఊరేగింపు గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబిస్తుంది



### పండగ సందడిలో రామాయంపేట :

ఉత్సవాల సందర్భంగా పెద్దమ్మ దేవాలయ ఆవరణ అంతా విద్యుత్ దీపాలంకరణలతో ధగధగలాడుతోంది. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నప్రసాద వితరణ, మంచినీటి వసతి, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టారు. ఒగ్గు కథలు, సాంస్కృతిక ప్రదర్శనలతో పట్టణ వీధులన్నీ మారుమోగనున్నాయి.

### కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి

అమ్మ అని పిలిస్తే చాలు, ఆపదలు తొలగిపోతాయి" అన్న నమ్మకంతో భక్తులు ఈ క్షేత్రానికి తరలి వస్తుంటారు. 34 ఏళ్లుగా అప్రతిహతంగా సాగుతున్న ఈ ఉత్సవాలు, రామాయంపేట మున్సిపాలిటీకి ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి. ఈ నెల 13 నుంచి ప్రారంభమయ్యే ఈ జాతర మహోత్సవంలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని ఆలయ నిర్వాహకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గుడాల లింగం,కోశాధికారి గోపరి రవి, సలహాదారులు రెడ్డమైన నరేష్, పోచమ్మల కిషన్, కార్యవర్గ సభ్యులు అబ్రమైన గంగా రాములు, పోచముల శివయ్య, అక్కల రాజయ్య చిలుక రాజయ్య అక్కల సిద్ధిరాములు మరియు ముదిరాజ్ కుల సభ్యులు పాల్గొన్నారు.



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.